పత్రికాప్రకటన కాకినాడ జనవరి 22, 2019.

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో ప్రభుత్వం ప్రజలకు మంజూరు చేసిన గృహా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలులో మున్సిపల్ కమీషనర్లు, ఎపిటిడ్కో, ఆంధ్రాబ్యాంకు ఎల్డిఎమ్ లతో అర్బన్ హౌసింగ్ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టరు కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి నిర్ణయించ సమయానికి లబ్దిదారులకు అందజేయాడానికి చర్యలు చేపట్టాలన్నారు. లబ్దిదారుల నుండి వచ్చిన దరఖాస్తులకు లీగల్ ఒపినియన్ తీసుకొని ప్రక్రియ అంతాపూర్తి చేసి దరఖాస్తులను రుణం కొరకు బ్యాంకులకు పంపించాలని మున్సిపల్ కమీషనర్లను, ఎపిటిడ్కో ఎస్.ఇని కలక్టరు ఆదేశించారు. బ్యాంకు మేనేజర్లతో మాట్లాడి రుణం మంజూరు చేయించాలని, రుణమంజూరులో పెండింగ్ వుంటే లీడ్ బ్యాంకు ఎల్.డి.ఎమ్ తో చర్చించాలని సూచించారు. బ్యాంకర్స్ అందరూ రుణ దరఖాస్తులు వచ్చిన ప్రాంతాల్లో సదస్సులు ఏర్పాటు చేసి డాక్యుమెంటేషన్ పూర్తి చేసి రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని చెప్పారు. లాటరీ నిర్వహించి ఇళ్లు కేటాయించాలని మున్సిపల్ కమీషనర్లకు కలక్టరు ఆదేశించారు. అర్బన్ ప్రాంతాల్లో క్రొత్తగా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకు లింకేజ్ చేయాలని అందుకు లీడ్ బ్యాంకు ఎల్.డి.ఎమ్ తో కమీషనర్లు సమన్వయమై పనిచేయాలని కలక్టరు సూచించారు. జీవన ప్రమాణాలు పెరుగుదలకు సంబంధించి రాజమహేంద్రవరం కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్లల్లో వారానికి 50 చొప్పున యూనిట్స్ పంపిణీ చేయాలని, మిగిలిన మున్సిపాలిటీల్లో ప్రతివారం 50 నుండి 20 వరకు యూనిట్స్ విడుదల చేయాలన్నారు. చంద్రన్న భీమాలో పెండింగ్ క్లయిమ్స్ పరిష్కరించాలని కలక్టరు ఆదేశించారు. వీధిలైట్లు అన్ని ప్రాంతాల్లో వెలగాలని ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రారంభించిన అన్నా కెంటీన్లు అన్ని మున్సిపాలిటీల్లో పనిచేయాలని కలక్లరు తెలిపారు. ఆస్తి పన్ను వసూళ్లు పెంచాలని మున్సిపల్ కమీషనర్లలకు చెప్పారు. పక్కా డ్రయినేట్ పనులను నూరు శాతం పూర్తి చేయాలని అందుకు అవసరమైన చర్యలను చేపట్టాలన్నారు. అన్ని మున్సిపాల్టీ వార్డులకు సంబంధించి 9స్టార్ రేటింగ్ సాధించాలని, ఏమున్సిపాల్టీ వార్డుల్లోను 3-4 స్టార్ రేటింగ్ ఉండకూడదన్నారు.

ఈ కార్యక్రమంలో జెసి-2 సిహెచ్.సత్తిబాబు, డి.ఆర్.ఓ ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మి, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్లు కాకినాడ, రాజమహేంద్రవరం కె.రమేష్, సుమిత్ కుమార్ గాంధీ, ఎపిటిడ్కో ఎస్.ఇ శ్రీనివాసరావు, ఆంధ్రాబ్యాంకు ఎల్.డిఎమ్ సుబ్రహ్మణ్యం, మెప్మాపిడి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)